

విద్యుత్ సమస్యలపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## విద్యుత్తు సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి :ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి జూలై 22 ప్రభాతవార్త :** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి డిఈ కార్యాలయంలో ఆయన అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వనపర్తి నియోగకవర్గంలో విద్యుత్ పరమైన సమస్యల పరిష్కారానికి కొత్తగా ఏర్పాటు చేయవలసిన విద్యుత్ ఉప కేంద్రాలు, నియంత్రికలు, విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అధికారులు అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లెకుండా విద్యుత్ సరఫరాను అందించాలని, నియంత్రికల వద్ద వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని ఆయన వారికి సూచించారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, సత్యశీలా రెడ్డి వనపర్తి అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కొత్తకోట ఎడి శివశంకర్ రెడ్డి, వనపర్తి ఏడి వేణు, వనపర్తి ఏఈ రాజయ్య గౌడ్, ఖిల్లా ఘనపురం, ఏఈ కొండయ్య, వనపర్తి మండల ఏఈ శ్రీనివాసులు, పెద్దమందడి మండల ఏఈ శ్రీకాంత్, గోపాల్పేట, ఏఈ హర్షవర్ధన్ రెడ్డి, పెబ్బేరు ఏఈ అభిలాష్, శ్రీరంగాపురం ఏఈ సుఖేష్, పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

### బిఆర్ఎస్‌ది మాటల ప్రభుత్వం...

## మాది చేతల ప్రభుత్వం..

**కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**



కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రడ్డి

**బాలానగర్,జులై 22 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీది మాటల ప్రభుత్వమని, మాది పనిచేసే ప్రజా ప్రభుత్వమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఈ మేరకు బాలానగర్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ సమావేశ మందిరంలో 94 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలానగర్ నుండి గంగాపూర్ గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపడితే, బిఆర్ఎస్ పార్టీ వాళ్లు సొమ్ముకరిది సోకొకరిది అని విమర్శలు చేస్తున్నారని, వాళ్లు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకుంటే మంచిదని సూచించారు. ఎన్నికలకు ముందు ఓట్ల కోసమే మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఈ రోడ్డుకు శంకుస్థాపన చేశారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వం శిలాఫలకాలు వేసి కొబ్బరికాయలు కొట్టి పబ్బం గడిపారని, కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాదని, తమ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సోషల్ మీడియాలో బిఆర్ఎస్ అన్ని ప్రచార ఆర్భాటాలే చేశారు తప్ప పని చేయలేదన్నారు. కొత్త జిఓ తీసుకురావడానికి సమయం పడుతుంది.పాత జిఓ ప్రకారమే ఫైనల్ చేయించి కాంట్రాక్టర్ ద్వారా టెండర్ వేయించి రోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సంవత్సరం, రెండు సంవత్సరాల పాటు రోడ్డు వేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. మా కార్యకర్తలతోనే కొబ్బరికాయ కొట్టిస్తానన్నాను. మా కార్యకర్తలతోనే కొబ్బరికాయ కొట్టించానని పేర్కొన్నారు. వచ్చే ఏడాదిలో 200కోట్ల రూపాయల నిధులతో రోడ్లను తీసుకొస్తున్నానని, పంచాయతీరాజ్ డిపార్టుమెంట్ నుంచి మరో 80 కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి చేపడతామని వెల్లడించారు. అందులో 20 కోట్లతో రోడ్డు మరమ్మతులు, మరో 20 కోట్లతో కొత్త రోడ్ల నిర్మాణం, మరో 40 కోట్లతో లింగంపేట, నెక్కొండ గ్రామాల మధ్య బ్రిడ్జికి వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు తాను జడ్చర్ల అభివృద్ధి కోసమే పని చేస్తానన్నారు. బిఆర్ఎస్ పార్టీ మాదిరిగా దౌర్జన్యంగా ఏ పనులు చేయడం లేదని, కెసిఆర్ వస్తున్నాడని చెప్పి బిజెపి వెంచర్

– మిగతా2లో..

# ఆత్మగౌరవ ప్రతీక సర్వాయి పాపన్న..!

- సబ్బండ వర్గాలకు ఆయన స్ఫూర్తిదాయకం
- తొలి బహుజన పోరాట యోధుడు..
- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- బిజినేపల్లిలో అట్టహాసంగా విగ్రహావిష్కరణ
- హాజరైన ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు గోరటి, దామోదర్‌రెడ్డి, మాజీ మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్



సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న మంత్రి జూపల్లి గౌడ సంఘం నాయకులు

**బిజినేపల్లి,జులై 22 ప్రభాతవార్త :** ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా సబ్బండ వర్గాలను ఏకంచేసి, పాపన్న పోరాడిన తీరు గొప్పదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బిజినపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జూపల్లి మాట్లాడుతూ అణిచివేత, వివక్షకు వ్యతిరేకంగా పాపన్నగౌడ్ ప్రదర్శించిన ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. వెన్ను చూపని వీరుడు, తొలి బహుజన పోరాట యోధుడని కొనియాడారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ధీరత్వానికి సర్దార్ పాపన్న ప్రతీకగా నిలిచారని తెలిపారు. మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. శాసనమండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్ మాట్లాడుతూ రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకుని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేశాడు. అతడే బహుజన వీరుడు సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం

– మిగతా4లో..

# పోటెత్తిన వరద..!

- జూరాల 37గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల
- లక్షా77వేల క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదు
- నారాయణపూర్ నుంచి 1.44లక్షల క్యూసెక్కులు దిగువకు..
- 833అడుగులకు చేరిన శ్రీశైల జలాశయం



**మహబూబ్‌నగర్ బ్యూరో,జూలై 22, ప్రభాతవార్త :** ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు జూరాలకు వరద పోటెత్తింది. సోమవారం రాత్రి 9గంటల సమాచారం ప్రకారం 1,70,000 క్యూసెక్కుల వరద డ్యాంకు చేరగా 37గేట్లు ఎత్తి స్పిల్ వే ద్వారా 1,45,003 క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 28వేల292 క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 7.267 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని 276 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగింది. పవర్ హౌజ్‌కు 28292 క్యూసెక్కుల నీటిని వదిలారు. జూరాల నుంచి భీమా లిఫ్ట్ -1కు 1300 క్యూసెక్కులు, నెట్టెంపాడు 1500క్యూసెక్కులు విడుదల చేశారు. మొత్తం జూరాల నుంచి 177361 క్యూసెక్కులు దిగువకు వదిలారు. ప్రియదర్శిని జూరాల డ్యాంకు వరద రావడంతో జలకళను సంతరించుకున్నది. కర్ణాటక, ఆంధ్రా నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివస్తున్నారు. గేట్లు ఎత్తడంతో కృష్ణమ్మ పరవళ్లను చూసి తనివి తీరా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జూరాల డ్యాం వద్ద పెద్ద ఎత్తున పర్యాటకులు సందర్శకులు రావడంతో డ్యాంపై వాహనాల రాకపోకలకు కొంత ఇబ్బందులు ఏర్పడ్డాయి. కర్ణాటకలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ పరవళ్లు

– మిగతా4లో..

## ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

**మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై22 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులను సమావేశం నిర్వహించి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించి ఫిర్యాదులను కలెక్టర్‌కు అందజేశారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్రిబోయి

ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ ఆయా ఫిర్యాదులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎన్.మోహన్‌రావు, జడ్పీ సీఈఓ రాఘవేంద్రరావు, డిఆర్‌డిఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

**వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలి...**

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా లక్ష్యం మేరకు ఆయా శాఖలు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు మండలంలో పర్యటించి వన మహోత్సవం కార్యక్రమం సమీక్షించాలని, ఆయా శాఖల వారిగా కేటాయించిన లక్ష్యం మేరకు నాటేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి, సీఎం ప్రజావాణి ఫిర్యాదులు అత్యంత ప్రాధాన్యతనిచ్చి వెంటనే స్పందించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సీఎం ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఆయా శాఖల వారిగా పెండింగ్‌లో ఉన్నట్లు, వాటిని సత్వరం పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, జడ్పీ సీఈఓ రాఘవేంద్రరావు, డిఆర్‌డిఓ నర్సింహులు తదితరులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో భాగస్వాములు కావాలి..

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 22 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ మొక్కలను పరిరక్షించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బికె రెడ్డి కాలనీ (వార్డు నంబర్ 21)లో ప్రజలకు ఆయన ఉచితంగా ఆరు మొక్కలు పంపిణీచేసి మాట్లాడుతూ మనకు జీవితంలో గొప్పమిత్రుడు చెట్టు అని నిత్య జీవితంలో మనకు ఎన్నోరకాలుగా చెట్టు ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ప్రతి చెట్టుకు కూడా ట్రీగార్డు ఏర్పాటుచేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. మనకు ఇష్టమైన వారి పేరున మొక్కలు పరిరక్షణ బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్‌తో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ ఎఈ బస్వరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు.

**నాణ్యమైన విద్యనందించండి....**

**బోయపల్లి జడ్పీ హైస్కూల్లో అదనపు తరగతి గదులు ప్రారంభించిన ఎమ్మెల్యే...**

నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. మహబూబ్‌నగర్ పురపాలక పరిధిలోని బోయపల్లిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులకు కావాల్సిన న్యాయమైన కోరికలు, సమస్యలన్న పరిష్కరించామని అందులో ప్రధానంగా పదోన్నతులు, బదిలీలు ఈ ప్రభుత్వ పారదర్శకంగా నిర్వహించిందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు యూనిఫాం కూడా పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు



అదనపు తరగతులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

అందించడం జరిగిందని, పాఠశాలలో ఉన్న అత్యవసరమైన మౌలిక వసతులను కూడా చేయించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఇక పిల్లల భవిష్యత్తు మీ చేతిలో ఉందని, ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించాలని కోరారు. మహిళా సంఘాలకు విద్యా కమిటీల నిర్వహణ బాధ్యత అప్పగించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులను తిరిగి పరిశీలించారు.

కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, జిల్లా విద్యాశాఖాధికారి రవిందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. కవిత, కౌన్సిలర్ మోతిలాల్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, కౌన్సిలర్ జాజిమొగ్గ నర్సింహులు, నవనీత, దేవేందర్‌నాయక్, గోపినాయక్, తులసిరామ్‌నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి జులై 22 ప్రభాతవార్త :** వనపర్తి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు.



ఫిర్యాదుదారుల నుండి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను తీర్చేందుకు ధరణిలో అర్ ఓ అర్ చట్టంను తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు స్పందిస్తూ ఆయన ఆయా డిపార్ట్‌మెంట్ అధికారులకు ఆ సమస్యను పరిష్కరించాలని సూచించారు.

## క్రీడలకు అధిక నిధులు కేటాయించండి

**సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ అధికార ప్రతినిధి ఏపి జితేందర్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 22 ప్రభాతవార్త :** దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క (ఆర్థిక శాఖ మంత్రిర్యులు)ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడలు), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడలు), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితెందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర క్రీడలకు



ఈసారి గతంలో కంటే మూడింతలు బడ్జెట్‌ను కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా జితెందర్‌రెడ్డి వారికి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని ఉద్యోగాలలో క్రీడా కోటాకు సంబంధించి నిర్ణయం తీసుకుని క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలని కోరారు.

# ఉన్నత చదువులతోనే ఉజ్వల భవిష్యత్తు

- విద్యతోపాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి
- ప్రజల సంక్షేమం కోసమే ప్రజాపాలన
- రాష్ట్ర ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



అదనపు గదుల నిర్మాణానికి శిలాఫల్కం ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి ,ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి

**పాన్‌గల్ జులై 22 ప్రభాతవార్త :** విద్యతోనే సమాజ అభివృద్ధి జరుగు తుందని విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అందు కు ప్రతి ఒక్కరు పట్టుదలతో చదివి విజయం సాధించాలని రాష్ట్ర ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రూ.85.50 లక్షలతో నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేశ్వర్ రెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థిలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యలోనే సమాజ అభివృద్ధి సాధ్యమన్నారు. చదువుకుం టేనే భవిష్యత్తులో సమాజంలో గౌరవ ప్రతిష్ఠలతో పాటు తాము ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోగలమన్నారు. అందుకు పట్టుదలతో

– మిగతా4లో..

## మహిళా డిగ్రీ కళాశాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే

**గద్వాల జులై 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గద్వాల్ జిల్లాలోని ధరూర్ మండలంలో మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే కళాశాలను శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సోమవారం ప్రారంభించారు. గద్వాల్ జిల్లాలోని ధరూర్ మండలం నందు నూతన కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ధరూర్ మండల కేంద్రంగా గట్టు, కేటిదొడ్డి

– మిగతా4లో..



జ్యోతిరావు పూలే మహిళా డిగ్రీ కళాశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కలెక్టర్

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ సంతోష్



ప్రజావాణి దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల జులై 22 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో

– మిగతా4లో..

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

**అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కారం...!**

**జిల్లా అడిషన్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్**

**వనపర్తి ప్రతినిధి జులై 22 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశానుసారము ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ప్రజావాణిలో భాగంగా సోమవారం అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.



బాధితుల నుండి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్

# ఎన్నికల హామీలను విస్మరిస్తున్న ముఖ్యమంత్రి

**ఇందిరమ్మ ఇళ్లపై కాంగ్రెస్ మౌనం**

**పెన్షన్ల సంగతిని పెడచెవిన పెట్టిన ప్రభుత్వం**

**భారతీయ జనతా పార్టీ మండల నాయకులు రాజమౌళి ముదిరాజ్**



**కొత్తకోట జులై 22 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమంగా విస్మరిస్తుందని ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని నేటికి కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహిస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూతూ మంత్రంగా అమలు చేస్తుందని బిజెపి మండల నాయకులు రాజమౌళి ముదిరాజ్ విమర్శించారు. నేటికి ఇందిరమ్మ ఇళ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడకుండా మౌనం వహిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై నేటికీ ప్రతిపాదనలను పంపకుండా నిర్లక్ష్యంగా వహిస్తుందన్నారు. గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రభుత్వం తక్షణమే ప్రతిపాదనలను పంపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా త్వరితగతిన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలను నిర్మించాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లను పెంచుతామని వాటిపైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేటికి మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. మోసపూరిత వాగ్దానాలను ఇచ్చి ప్రజలను నట్టేట ముంచిందన్నారు. ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విఓఎల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగు సత్తయ్య

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 22 ప్రభాతవార్త :** ఐకెపి విఓఎల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఐకెపి విఓఎలు సెర్ప్ సంస్థలో తెలంగాణ రాష్ట్రంలో గత 20 సంవత్సరాలుగా పని చేస్తున్నా వారికి కనీస వేతనం నిర్ణయించబడలేదన్నారు. గ్రేడింగ్ పద్ధతిలో ఉన్న 58 జిఓను రద్దు చేయాలని, ఐడెంటి కార్డులు ఇవ్వాలని రూ. 10 లక్షలు భీమా నిర్ణయించాలని, హెల్త్ కార్డు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతి గ్రామ సంఘానికి ల్యాప్‌టాప్ ఇవ్వాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలని ఇవ్వాలని కోరారు. ఈ మేరకు కార్యాలయ సిబ్బందికి వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు వసియాబేగం, మంజుల, రమాదేవి, కవిత, సుశీల, భాగ్యమ్మ, లీలావతి, రమేష్, ఆంజనేయులు, భీమయ్య, శ్రీనివాస్ వెంకటయ్య పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మద్యం,బెల్టు షాపులను రద్దు చేయాలి



అమరచింత జిఎస్ భవనంలో ఐద్వా మహాసభలో మాట్లాడుతున్న జిల్లా నాయకురాలు సాయిలీల

**అమరచింత జులై 22 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో మద్యం, బెల్ట్ షాప్ ల వల్ల మహిళల జీవితాలు అగమ గోచరంగా తయారయ్యాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మద్యం, బెల్టు షాపులను రద్దు చేయాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి, సాయిలీల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని జిఎస్ భవనంలో ఏర్పాటుచేసిన ఐద్వా మూడవ మహాసభకు ఆమె హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో మహిళలకు 2500 ఇస్తామని వాగ్దానం చేసిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని తక్షణమే మహిళలకు ఇచ్చిన మాటను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే మహిళలకు పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నాలుగు వేలు ఇవ్వాలని ఆమె రాష్ట్ర ప్రభాత్వాన్ని కోరారు. సినిమాల్లో, సిరియాలలో మహిళలను కించపరిచే విధంగా ఉంటున్నాయని తక్షణమే మహిళల అసభ్య చిత్రీకరణలు రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఐద్వా సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘాలలో జరుగుతున్న అవినీతిని వ్యతిరేకంగా పోరాడి మహిళా సంఘంలో జరిగిన ఏడు లక్షల అవినీతిని రికవరీ చేయించిన ఘనత ఐద్వా సంఘానికి ఉందని మహిళల కు జరుగుతున్న అన్యాయాలపై ఐద్వా ముందుంటుందని ఆమె తెలిపారు. అనంతరం ఐద్వా అమరచింత పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం అధ్యక్షురాలుగా వి రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శి ఎస్ వసంత వీరితోపాటు పదిమంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# బిఆర్ఎస్‌ది మాటల ప్రభుత్వం... మాది చేతల ప్రభుత్వం..

మొదటి పేజీ తరువాయి భాగం..

పక్కన రైతు పట్టపొలం నుంచి రోడ్డు వేశారని, వెంచర్ కోసము రైతు రెడ్యానాయక్ పొలాన్ని తవ్వి రోడ్డు వేశారని అన్నారు. ఆ రోడ్డును బంద్ చేసి వ్యవసాయం చేసుకోమని ఆ రైతుకు చెప్పానని,మరో రోడ్డు ఉంది ఆ రోడ్డును తండావాసులు వాడుకుంటారన్నారు. ఆ రైతు ఏం తప్పు చేశారని అతని ఎకరా భూమి నుంచి రోడ్డును రాత్రికి రాత్రే ఎలా వేస్తారని ప్రశ్నించారు. రైతుకు మాత్రం కష్టాలు రావద్దని, తాను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు నియోజకవర్గంలో ఏ రైతుకు, ఏ పేదవారికి కష్టం రాకుండా చూసుకుంటానని ఈ సందర్భంగా అన్నారు. అనిరుధ్‌రెడ్డి ఎమ్మెల్యే ఇలాగే ఉంటారు, తప్పు చేస్తే మాత్రం వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ నాలుగేళ్లలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, ప్రతి తండాకు బిటి రోడ్లు వేయిస్తామని, నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు. మరుగుదొడ్లు నిర్మాణం చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ షూస్ అందజేయడం జరుగుతుందని, మా కార్యకర్తల చేతుల మీదుగానే ఈ కార్యక్రమం కూడా చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ లిచత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్‌నాయక్, ఓబిసి జిల్లా చైర్మన్ తిరుపతి, టిపిసిసి అధికార ప్రతినిధి దత్తాత్రేయ, వెంకటేశ్వర్‌రెడ్డి, హరిసింగ్, వెంకట్‌నాయక్, యాదయ్య, బుజ్యానాయక్, పుట్ట మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే





గద్వాల కూరగాయల మార్కెట్ ను సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే, కౌన్సిలర్ జయశ్రీ

**గద్వాల, జులై 22 ప్రభాతవార్త:** కూరగాయల మార్కెట్‌ను ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు సమీపంలో గల కూరగాయల మార్కెట్ ను శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అన్ని వసతులతో అందుబాటులో ఉండే విధంగా కూరగాయల మార్కెట్‌లో అవసరమైన రోడ్డు, డ్రైనేజీ పనులను చేపట్టి ప్రజలకు, వ్యాపారస్తులకు ఇబ్బంది లేకుండా చేస్తామని తెలిపారు. డ్రైనేజీ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించి నేరుగా రోడ్డు డ్రైనేజ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మున్సిపాలిటీ వారు ఎప్పటికప్పుడు చెత్త సేకరించి తీసుకెళ్లాలని ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల కిందట మార్కెట్ అధిక వర్షపాతంతో వారు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయడం జరిగిందని, అయినప్పటికి సరైన వసతులు లేకపోవడం వల్ల కాంప్లెక్స్ ఇంకా పూర్తి స్థాయిలో వినియోగంలోకి రాలేదన్నారు. మార్కెట్ కాంప్లెక్స్‌కు అవసరమైన పనులను చేపట్టి కూరగాయల విక్రయదారులకు, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించే విధంగా అన్ని హంగులతో తీర్చి దిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్ వార్డు కౌన్సిలర్ రజక జయశ్రీ, నర్సింహులు, మురళి, బాబర్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

**పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలి**

**పిడిఎస్‌యు వనపర్తి జిల్లా అధ్యక్షుడువెంకటేష్**



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేష్

అమరచింత జులై 22 ప్రభాతవార్త : విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమించే ఏకైక విద్యార్థి సంఘం పిడిఎస్‌యు అని వనపర్తి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ అన్నారు. అమరచింత మండల కేంద్రలోని నందిమల్ల గ్రామంలోని స్వగృహంలో నిర్వహించిన సమావేశంలో ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ నూతనంగా పాఠశాలలు, కళాశాలలు ఓపెన్ చేసి 2 నెలలు కావస్తున్న ఇప్పటికి విద్యార్థులకు సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందికి గురౌతున్నారు... విద్యారంగ సమస్యలపై విద్యార్థుల హక్కుల కోసం పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. గత సంవత్సరంలో ఇవ్వాల్సిన పెండింగ్ స్కాలర్ షిప్ లు నేటి వరకు విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, హాస్టల్, కాలేజి, స్కూల్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీ గురుకులంలో సౌకర్యాలు కల్పించి. ధరలకు అనుకూలంగా మెస్ ఛార్జీలు పెంచి సొంత భవనాలు నిర్మించాలి ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచి స్కావెంజర్లను నియమించాలి. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ దశలవారీగా ఆందోళన నిర్వహిస్తామని అని వారు డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు భానుప్రకాష్, నరేందర్, అనిల్, మోహన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్



ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు సీఈఓ కాంతమ్మలు

**గద్వాల, జులై 22 ప్రభాతవార్త:** కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజాపాలన సేవా కేంద్రాన్నఇ ఏర్పాటు చేయడం జరిగిందని , ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కలెక్టరేట్ జి -42 లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని పరిశీలించారు. వివిధ పనుల నిమిత్తం సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐడీఓసీ కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ పట్టణాలు, అన్ని మండలాల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాలలో కూడా ప్రజాపాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలలోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలకు అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగాచర్యలు తీసుకుంటామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేక పోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటు పాట్లు ఉంటే సరి చేసుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్‌లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్‌పీజీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తమ వెంట తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈఓ కాంతమ్మ, ఈడియం శివ తదితరులు పాల్గొన్నారు.

# కబ్రిస్తాన్ ఆక్రమణపై కఠిన చర్యలు తీసుకోవాలి



ఆత్మకూరులోని కబ్రిస్తాన్ స్థలాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్ సీఐ

**ఆత్మకూర్ జులై 22 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని చెరువు కట్ట సమీపంలో గల కబ్రిస్తాన్ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం రోజు పలువురు ముస్లిం మత పెద్దలు డిమాండ్ చేశారు ఆదివారం రోజు వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎస్పీ సంఘటన స్థలాన్ని సందర్శించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఇందుకుగాను స్థానిక అధికారులు తక్షణమే నివేదిక పంపించాల్సిందిగా విన్నట్లుగా ఆదేశించడంతో సోమవారం రోజు ఆత్మకూరు తహశీల్దార్ రాజు సిఐ శివకుమార్ ఎస్సై నరేందర్‌లు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. సర్వే నెంబర్ ఒకటి , రెండు, 5076 సర్వే నెంబర్లలో పురాతన సమాధులను తవ్వి పట్టణానికి చెందిన ఒక వ్యక్తి రోడ్డు నిర్మాణానికి ప్రయత్నిస్తున్నట్లుగా పలువురు ముస్లిం మత పెద్దలు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తహశీల్దార్ సిఐ లు బదిలిస్తూ కబ్రిస్తాను స్థల ఆక్రమణకు సంబంధించిన వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ విషయంపై అన్ని వర్గాల వారు సమయస్ఫూర్తితో వ్యవహరించాలని వారు విజ్ఞప్తి చేశారు. తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకొని కబ్రిస్తాన స్థలాన్ని కాపాడాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలకు పునుకుంటామని పలువురు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రెవెన్యూ సిబ్బందితో పాటుగా పట్టణ మైనార్టీ నాయకులు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులతో స్నేహంగా మెలగాలి..

**ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి.. ప్రజావాణిలో దరఖాస్తు స్వీకరించిన ఎస్పీ జానకి ధరావత్**



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ జానకి ధరావత్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 22 ప్రభాతవార్త :** వివిధ సమస్యల నిమిత్తం పోలీస్ స్టేషన్లకు వచ్చి తమ ఫిర్యాదులను అందించే దరఖాస్తుదారులతో స్నేహపూర్వకంగా మెలగాలని ఎస్పీ జానకి ధరావత్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎస్పీ డి. జానకి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత ఎస్సై, సిఐలకు ఫోన్‌ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్టప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పర్యవేక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్‌శాఖ పని చేస్తుందని తెలియజేశారు.

**వికలాంగుడి దరఖాస్తు స్వయంగా స్వీకరించిన ఎస్పీ...**



వికలాంగుడితో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎస్పీ జానకి

వికలాంగుడు దరఖాస్తు చేయడానికి మెట్లు ఎక్కడం ఇబ్బందిగా పడుతున్నందున మానవతా దృక్పథంతో ఎస్పీ తన నుండి క్రిందకు వచ్చి దరఖాస్తు దారుడితో మాట్లాడారు. సమస్యను తెలుసుకుని తక్షణమే న్యాయం చేయాలని సంబంధిత అధికారికి ఉత్తర్వులు జారీ చేశారు. అంగవైకల్యం ఉన్న దరఖాస్తుదారులు ఎవరైనా పోలీస్ స్టేషన్‌కు వస్తే తక్షణమే న్యాయం చేయాలని జిల్లాలోని పోలీస్ అధికారులకు తెలిపారు. సోమవారం మొత్తం 15 దరఖాస్తులు వచ్చాయి. అనుమానాస్పద వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వచ్చిన, గంజాయి విక్రయం జరుగుతున్నా లేదా రవాణా చేస్తున్న, వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు 100కి లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూం నంబర్ 8712659360కి ఫోన్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. సమాచారం తెలిపినవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు.

# జాతీయస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థి

**అభినందించిన జడ్చర్ల మైనార్టీ గురుకుల పాఠశాల అధ్యాపక బృందం**




**జడ్చర్ల,జులై22 ప్రభాతవార్త :** జాతీయ స్థాయి పోటీలకు జడ్చర్ల మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల బాలుర పాఠశాల పదో తరగతి విద్యార్థి జె.జస్వంత్ ఎంపిక కావడం పట్ల పాఠశాల బృందం అభినందించారు. ఈ నెల 25 నుండి 28 వరకు హర్యానాలో నిర్వహించే 22వ సీనియర్ జాతీయస్థాయి నెట్‌బాల్ ఛాంపియ న్‌షిప్ పోటీలకు తెలంగాణ నుంచి ఎంపిక కావడంపై విద్యార్థి అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. గురుకులాల్లో విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఉంటుందనడానికి ఇది ఒక నిదర్శనమని, విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని అధ్యాపకులు ఆకాంక్షించారు.

# టీఎల్‌ఎం మేళాతో బోధన మరింత సులభతరం



**మక్తల్,జులై 22 ప్రభాతవార్త :** ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు టీఎల్‌ఎం (బోధనాభ్యాస సామాగ్రి) మేళా ఎంతగానో ఉపయోగపడుతుందని, బోధన మరింత సులభతరం అవుతుందని రుద్రసముద్రం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత అన్నారు. శిక్ష సప్తాహ కార్యక్రమంలో భాగంగా సోమవారం రుద్రసముద్రం యుపిఎస్‌లో టీఎల్‌ఎం మేళా నిర్వహించి, వివిధ రకాల వస్తువులను తయారు చేసి, విద్యార్థులకు ప్రదర్శించి పాఠ్యాంశాలను బోధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులుకుమార్, ప్రహ్లాద్, ప్రమీల, విద్యార్థులు పాల్గొన్నారు.


# గౌడ జాతి బిడ్డకు ఘన సన్మానం



**కొత్తకోట జులై 22 ప్రభాతవార్త:**కొత్తకోట మండలం అమడబాకుల గ్రామానికి చెందిన పెద్దయ్య గౌడ్, మాధవి గౌడ్ కూతురు లహరి గౌడ్ మహబూబ్‌నగర్ ప్రభుత్వ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల లెక్చరర్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల వనపర్తి గౌడ సంఘం సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. లహరి గౌడ్ భవిష్యత్తులో ఎదగాలని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ చిన్న వయసులో ఉన్నతమైన పదవిని పొందడం గౌడ జాతికి గర్వించదగ్గ విషయం గౌడ జాతి బిడ్డకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మాజీ వైస్ జడ్పీ చైర్మన్, వనపర్తి జిల్లా గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు వామన్ గౌడ్, వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్, మదనాపురం మండల గౌడ సంఘం అధ్యక్షులు మహదేవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి దాశరథి

**పియూలో దాశరథికి ఘన నివాళి**



**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 22 ప్రభాతవార్త :** పాలమూరు విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆధ్వర్యంలో సోమవారం దాశరథి రంగాచార్య 99వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దాశరథి కృష్ణమాచార్యులు బహుముఖ ప్రజ్ఞాశాలిగా తెలుగు సాహిత్యంలో తనదైనటువంటి ముద్ర వేసుకున్నటువంటి ఒక గొప్ప కవి అని, తెలంగాణలో పేరు మోసి ప్రముఖ రచయిత కవి నాటి నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించి పోరాడినటువంటి ధీశాలి అని కొనియాడారు. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు గ్రామానికి చెందిన పండిత కుటుంబంలో జన్మించి సామాజిక భావజాలంతో సమాజ అభ్యున్నతి కోసం తన రచనల ద్వారా సమాజాన్ని మేల్కొల్పినటువంటి తెలంగాణ వైతాళికుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.బి.రవిందర్‌గౌడ్, అధ్యాపకులు డా.బి. రవిందర్‌గౌడ్, డా. జె. తిరుపతయ్య, రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి



చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న షేక్ హుస్సేన్, క్రిస్టియన్ కాలనీవాసులు

**గద్వాల జులై 22 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని వార్డు నెంబర్ , డ్రైనేజీ, సిసి రోడ్లు వేయించుటకు సోమవారం ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, కలెక్టర్ సంతోష్, చైర్మన్ కేశవ్‌లకు వినతిపత్రం అందజేశారు. 2006 నుండి ప్లాట్లు రిజిస్ట్రేషన్స్, ఎల్ఆర్ఎస్ కింద భారీ స్థాయిలో ప్రభుత్వంనకు చెల్లించడం జరిగిందని, చిన్న పాటి షాపులు ఇండ్లు కూడా కట్టుకుని వున్నందున మున్సిపాలిటికి ట్యాక్స్ కూడా పెద్ద మొత్తంలో చెల్లిస్తున్నాము అన్నారు. ఇందుమూలంగా పై కాలనీవాసులు చేయు మనవి ఏమనగా, గత 15 సంవత్సరముల నుండి ఈ కాలనీలలో మురుగుకాలువలు, సిసి రోడ్లు, లేక ప్రజలు, నానా బాధలు పడుతున్నారు అన్నారు. అన్ని కాలనీలలో సౌకర్యాలు కల్పిస్తున్నారు. కానీ మా కాలనీల్లో ఎందుకు రోడ్లు, డ్రైన్‌లు చేయడం లేదో తెలియడం లేదు. మేము ప్రభుత్వానికి, మున్సిపాలిటీ వారికి పన్నులు కడుతున్నాము అన్నారు. కొన్ని ప్రమాదాలు కూడా సంభవించినవి, దోమలు, కుక్కలు, పాములు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి అన్నారు. రోగాలు వస్తున్నాయి అన్నారు. మా ఈ కాలనీవాసులు ఇబ్బందులు, కష్టన ష్టాలను మీ దృష్టికి తీసుకోస్తున్నాము. కనుక మీరందరు దయచేసి మా సమస్యలను సత్వరమే పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకోనగలరని అభ్యర్థి స్తున్నాము. ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ఉన్న మధ్యనున్న షేక్ హుస్సేన్ కాలనీ, క్రిస్టి యన్ కాలనీవాసులు, గద్వాల పట్టణము బొట్టు సుధాకర్ 20వ వార్డు మున్సి పల్ కౌన్సిలర్, గద్వాలకి కూడా దరఖాస్తు ఇవ్వడం జరిగిందిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, షఫీ, రఫీ, దౌలత్, సుంకన్న, యూనుస్, గోపాల్, ఇమ్రాన్, సుల్తాన్, ఏజాజ్, నందు, మహబూబ్, మహామూద్, బుక్‌స్టాల్ ఉన్నారు.

## విద్యుత్ సమస్యలపై వినతి



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**ఉట్కూర్, జులై22 ప్రభాతవార్త:** జిల్లా విద్యుత్ అధికారి ఇంఛార్జి డీఈగా నరసింహరాజును భారతీయ కిసాన్‌సంఘ్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఇందులో భాగంగా భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ప్రభువు మిస్కిన్, ఉట్కూర్ మండల అధ్యక్షులు అవుసలోనిపల్లి ప్రవీణ్‌కుమార్, ఉట్కూర్ మండల కార్యదర్శి ఓబులాపురం, మహిపాల్‌రెడ్డి, పగిడిమర్రి గ్రామ అధ్యక్షుడు మన్య నాగార్జున, రైతులు కలవడం జరిగింది. జిల్లాలో ఉన్న రైతాంగ విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు స్పందించి రైతులకు న్యాయం చేయాల్సిదిగా తెలిపారు.

## సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులకు టై, బెల్టులను పంపిణీ చేస్తున్న దాత మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్

**తెల్కపల్లి, జులై 22 ప్రభాతవార్త:** ప్రభుత్వం దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు విద్యలో రాణించాలని మాజీ ఉపసర్పంచ్ పి. కరుణాకర్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని ఆలేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే 175 మంది విద్యార్థులకు పదివేల రూపాయల విలువ గల టై, బెల్టులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తన వంతు సహకారాన్నిఅందిస్తానని అన్నారు. అనంతరందాతమాజీ ఉపసర్పంచ్ కరుణాకర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుజి. నరహరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటేలో విద్యార్థుల ప్రతిభ



**మక్తల్, జులై 22 ప్రభాతవార్త:** ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు పట్టణంలో నిర్వహించిన ఇంటర్ స్టేట్ కరాటే పోటీల్లో మక్తల్ విద్యార్థులు పాల్గొని, తమ అసమాన ప్రతిభ ప్రదర్శించి ఏడు పతకాలు సాధించినట్లు మక్తల్ డ్రాగన్ కరాటే క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు సలాంబిన్ ఉమర్ తెలిపారు. తమ క్లబ్‌కు చెందిన అర్చన, శశాంక్, మాయ, తేజశ్రీ, నితిక్ష, కేతన్‌రామ్, దినేష్ శశాంక్‌లు పలు విభాగాల్లో ప్రతిభను కనబర్చి బంగారం, వెండి పతకాలను సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలో వారిని సన్మానించి, ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆయనఆకాంక్షించారు. కార్యక్రమంలో కోచ్‌లు అమ్రేష్, అంజన్‌ప్రసాద్, మహ్మద్ సలీం, ధనుష్, ధరణి, నవ్యశ్రీ, హరిప్రియ, నిహాల్ పాల్గొన్నారు.

## విధుల్లోనే కుప్పకూలిన ఉద్యోగి

- గుండెపోటుతో ఎస్‌టిఓ మోహన్‌రాజు మృతి
- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కుటుంబ సభ్యులను పరామర్శించిన కలెక్టర్ విజయేంద్రబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 22 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా డిస్ట్రిక్ట్ ట్రెజరీ కార్యాలయంలో సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న టి. మోహన్‌రాజు (54) సోమవారం ఉదయ గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం ఉదయాన్నే విధులకు హాజరైన మోహన్‌రాజు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గుండెపోటుతో ఇబ్బంది పడుతూ ఒక్కసారిగా కిందపడి పోయాడు. కాసేపటికి ఇది గమనించిన కార్యాలయ సిబ్బంది మోహన్‌రాజుని మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందారు. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన మోహన్‌రాజు మహబూబ్‌నగర్ కలెక్టర్ కార్యాయంలోని ట్రెజరీ కార్యాలయంలో విధులునిర్వహిస్తున్నారు. మోహన్‌రాజు ఆకస్మిక మృతి విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి జిల్లా జనరల్ ఆసుపత్రికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.



మోహన్‌రాజు కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతున్న కలెక్టర్ విజయేంద్రబోయి

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులు సజావుగా పూర్తి చేయాలి

### పనులు పూర్తి అయినట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించాలి : జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి జులై 22 ప్రభాతవార్త:** అమ్మ ఆదర్శ పాఠశాల పనులు సజావుగా పూర్తి చేయాలి. పనులు పూర్తి అయినట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించాలి అని సోమవారం మధ్యాహ్నం ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు 219 పాఠశాల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మరమ్మత్తులు పూర్తి అయ్యాయని మిగిలిన 39 పాఠశాలలను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తి అయిన పాఠశాలలకు మెజర్మెంట్ బుక్ (యం.బి) సమర్పించాలని యం.బి తో పాటు పనులు సజావుగా నాణ్యతతో పూర్తి అయినట్లు ధ్రువీకరణ పత్రం జత చేయాలన్నారు. మండల విద్యా అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల కమిటీ చైర్మన్ ధ్రువీకరణ పత్రం పై సంతకం చేయాల్సిఉంటుందని తెలిపారు. అదేవిధంగా పని ప్రారంభం కాక ముందు ఫోటో, పని జరుగుతున్నప్పుడు ఫోటో, పూర్తి అయిన తర్వాత ఫోటోఖచ్చితంగా జత చేయాలని అప్పుడే బిల్లులు పాస్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. మిగిలిపోయిన 39 పాఠశాలల పనులు పురోభివృద్ధి పై ఒక్కొక్కటిగా సమీక్ష నిర్వహించారు. వారం రోజుల్లో అన్ని పాఠశాలల పనులు పూర్తి చేసి యం.బి లు పంపించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు తదితరులు వెబ్ ఎక్స్ ద్వారా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్

**వనపర్తిప్రతినిధి జులై 22 ప్రభాతవార్త:** ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి అని అధికారులను ఆదే శించారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో జడ్పిసిఈఓ యాదయ్యతో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయా ప్రభుత్వ శాఖలకు నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి ఆన్లైన్‌లో జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. మొక్కలు నాటేందుకు మంచి వాతావరణం ఉన్నందున లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. పత్రికల్లో వచ్చిన వ్యతిరేక వార్తల పై ఎప్పటికప్పుడు స్పందించి తగుచర్యలు తీసుకొని నివేదికను తనకు సమర్పించాలని ఆదేశించారు. గరిష్ఠంగా మూడు రోజుల్లో నివేదిక పంపిం చాలని సూచించారు. విధుల పట్లనిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం మొత్తం(48) ప్రజావాణి ఫిర్యాదులు వచ్చాయి. నేటి ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులుతూడి మేఘారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, జిల్లా అధికారులు, వెబ్ ఎక్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపిడిఓ లు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

# కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం

### కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 22 ప్రభాతవార్త:** హన్వాడ మండలానికి చెందిన 12 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు సోమవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్, డిసిసి కార్యదర్శి కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్దారం సుధాకర్‌రెడ్డి, నవనీత నర్సింహులు, కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్, బొట్టు శ్రీను, రెవెన్యూ తదితరులు పాల్గొన్నారు.

**మదర్సా ఇస్లామియా కాశీఫ్ ఉల్ ఉలూమ్ పాఠశాల సందర్శన..** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మదర్సా ఇస్లామియా కాశీఫ్ ఉల్ ఉలూమ్ పాఠశాలను సోమవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని, విద్యార్థులకు కావాల్సిన బెంచీలు, నోట్‌బుక్స్ ఇప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, బుద్దారం సుధాకర్‌రెడ్డి, నూర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు శంకుస్థాపన :** మహబూబ్‌నగర్ పురపాలక పరిధిలోని పాత పాలమూరులో 10 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్, ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఫయాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శిసిరాజ్‌ఖాద్రి, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడులక్ష్మణ్ యాదవ్, డిఇయూనిస్, ఎఇవైష్ణవి, ఎంఇ బస్వరాజ్, నాయకులు ఎల్లంగారి భరత్ కుమార్, ఏర్పులనాగరాజు, రమేష్, మనోహర్, అంజి, సందీప్ పాల్గొన్నారు.

## వైభవంగా అల్లిపీరా స్వాములవారి ఆరాధన మహోత్సవాలు

**అయిజ జులై 22 ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ సద్గురు గుడికల్ అల్లిపిరా స్వాముల వారి ఆరాధన మహోత్సవ కార్యక్రమం ఆదివారం రాత్రి వైభవంగా జరిగింది. మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ సద్గురు గుడికల్ పీఠాధిపతి శ్రీ గురుగాజి హుస్సేన్ పీరా స్వాముల, హమీద్ హుస్సేన్ స్వామి హాజరై భక్కులను ఉద్దేశించి ఉపన్యాస ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ ఆధ్యాత్మి కతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. తనందిత జీవితంలో గురుకృప ఎంతో అవసరం అన్నారు. ప్రతి మానవుడు హింసను వీడి అహింసా మార్గంలో నడవాలన్నారు. తమ తమ పిల్లలను చిన్నతనం నుంచే ఆధ్యాత్మికత వైపుమొగ్గు చూపితే ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమమవుతుందన్నారు. నడిగడ్డ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని గురువు కోరినట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి తెలిపారు. అలంపూర్ ఎంఎల్ఎ విజయుడు మాట్లాడుతూ సర్వ మతాల సారాంశం ఒక్కటే అన్నారు. గుడికల్ స్వామి ముస్లిమ్స్ గా ఉన్నారే గాని కులమతాలకు అతీతంగా బోధ చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ జ్ఞాన బోధలో నడవాలని సూచించారు.



# చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తే కఠిన చర్యలు

### పాఠశాలలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**ఇటిక్యాల జులై 22 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో తల్లిదండ్రులు చిన్న వయసులో పిల్లలకు పెళ్లిళ్లు జరిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బాల బాలికలందరూ పాఠశాలలకు వెళ్లి కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని బాల కార్మిక వ్యవస్థ పై చట్టాలు కఠినంగా ఉన్నాయని ఎస్ఐ వెంకటేశ్ మహిళ సంక్షేమ శాఖ ఐడిసిఎస్ సూపర్‌వైజర్ సంధ్య విద్యార్థులకు వివరించారు. సోమవారంమండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మహిళశిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగంఆధ్వర్యంలో బాలల సంరక్షణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఇటిక్యాల ఎస్ఐ వెంకటేశ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంధ్య హాజరై బాల్యం పిల్లల హక్కు అని వారందరూ కూడా చిన్న వయసు నుండి లక్ష్యం పెట్టుకుని చదవాలని సూచించారు. ఆడపిల్లల పై సోదరాభావంతో ఉండాలని బాలల లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టం రూపొందించారని, ఈ చట్టంలో బాల బాలికలకు సమానమైన రక్షణ లభిస్తుందని ఇటీవల కాలంలో ప్రతి చోట ఎదురవుతున్న సమస్య లైంగిక వేధింపులు, కుటుంబసభ్యులు ఇతర వ్యక్తుల చేతుల్లో బాలలు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. ఎవరైనా ముట్టుకున్నప్పుడు ఏది సురక్షితం ఏది అసురక్షితం అనే విషయం తెలుసుకుని బాలలు ఎవరి నుంచైనా ఇలాంటి వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా 1098 ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అయితే ఇలా బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే గ్రామంలో ఉండే బాలల పరిరక్షణ కమిటీకి లేదా డయల్ 100 లేదా 1098 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సామాజిక మాధ్యమాల వల్ల పిల్లలు చెడు అలవాట్లుకు లోనయ్యే అవకాశం ఉందని అందుకు బాలల అందరూ కూడా కేవలం మంచి విషయాల కోసం మాత్రమే ఫోన్‌లను ఉపయోగించుకోవాలన్నారు. అలాగే మహిళా సాధికారత, బేటి బచావో బేటి పడావో ఉమెన్ ఎంపవర్ మెంట్‌పై వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీపీఎస్ పానిక్ రవి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాగుంటున్న, గోవిందు, ఉమెన్ హబ్ సరోజ, నాగరాజు, సఖి కేంద్రం జ్యోతి, భరోసా కేంద్రం శిరీష, చైల్డ్ హెల్ప్ లైన్ యాదగిరి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బాల కార్మిక వ్యవస్థపై పాఠశాలలో మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటేశ్



బాల కార్మిక వ్యవస్థపై కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

## ఋణమాఫీపై బ్యాంకు మేనేజర్లతో వివరాలు తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

**గోపాల్‌పేట జులై 22 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకు మేనేజర్లతో రైతు ఋణమాఫీ వివరాలు అడిగి తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఎపిజివిబి బ్యాంకు లో 2665 రైతుల అకౌంట్స్‌లో 1లక్ష లోపు ఉన్న 14.98 కోట్ల రూపాయలు ఋణమాఫీ కావడం జరిగిందని, ఎస్‌బిఐ బ్యాంకులో లక్ష వరకు రైతుల 18అకౌంట్స్‌లో 12.73 లక్షలు ఋణమాఫీ కావడం జరిగింది అని తెలియచేసారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి రైతులతో మాట్లాడుతూ ఋణమాఫీ గురించి అడగడం జరిగింది. రైతులు కొన్ని సందేహాలను అడగడం జరిగింది, చిన్నారెడ్డి సంబంధించిన అధికారులతో కలిసి వారి సందేహాలను నివృత్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి, నాగేందర్ గౌడ్, ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, దసరాజల భాస్కర్, సహదేవుడు, కృపాకర్ రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, గడ్డంవినోద్, ప్రవీణ్, మిద్దెశ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



రైతులతో, బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

## నేడు పోచమ్మ పండుగ ఉత్సవాలు

**అమరచింత జూలై22 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని శ్రీకృష్ణనగర్‌లో వెలసిన శ్రీపోచమ్మ దేవాలయంలో మంగళవారం ఉదయం శ్రీపోచమ్మ తల్లికి అభిషేకం నిర్వహించి బోనాల పండుగ ఉత్సవాలు జరుగుతాయని పోచమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు, పోసిరి విష్ణు, తాటకొండ రమేష్ సోమవారంఒక ప్రకటనలో తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయంలో పారిశుద్ధపనులు చేసి దేవాలయం చుట్టుముట్టు బ్లీచింగ్ పౌడర్ వేసామని వారు తెలిపారు. బోనాల పండుగకు పట్టణంలో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై బోనాల పండుగ ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## బీసీ డిక్లరేషన్ కోసం తహసీల్దార్‌కు వినతి



వినతి పత్రం అందజేస్తున్న భారతీయ జనతా పార్టీ ఓబిసీ మోర్చా కార్యకర్తలు

**గోపాల్‌పేట జులై 22 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కామారెడ్డి బహిరంగ సభలో బీసీలకు ఇచ్చిన డిక్లరేషన్ వెంటనే అమలు పరచాలని గోపాల్‌పేట మండల తహశీల్దార్ తిలక్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి మాజీ మండల అధ్యక్షులు రాకాసి అరవింద్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, బంగారయ్య, తీరుపతయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## అమిస్తాపూర్ యుపీఎస్‌ను సందర్శించిన ఏఎంఓ



విద్యార్థులు ప్రదర్శించిన టీఎల్ఎంను పరిశీలిస్తున్న ఏఎంఓ, ఎంఈఓ

**భూత్పూర్, జూలై 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖ ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తున్న శిక్షసప్త అనే కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు భూత్పూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శిక్ష సప్త సోమవారం భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని అమిస్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు టీఎల్ఎం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అకాడెమిక్ మానిటరింగ్ ఆఫీసర్ దుంకుడు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు ప్రదర్శించిన టీఎల్ఎంను పరిశీలించారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల్ని దుంకుడు శ్రీనివాస్ ప్రశంసించారు. ఈ సందర్భంగా దుంకుడు మాట్లాడుతూ ప్రతి రోజు తరగతి గదిలో టీఎల్ఎం ద్వారానే పాఠాలు బోధించాలని, ఉన్నత పాఠశాలల్లో ఐఎఫ్‌పి (ఇంటరాక్టీవ్ ఫ్లక్స్‌ప్యానల్) ద్వారా విద్యాబోధన జరగాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఏటా లక్షలు వెచ్చిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగయ్య, సీఆర్‌పి ఠాగూర్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌ల స్థల పరిశీలన



స్థల పరిశీలన చేస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, తహసీల్దార్

**రాజాపూర్, జులై 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రంగారెడ్డిగూడ గ్రామంలో నూతన 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు స్థలాన్ని అధికారులు పరిశీలించారు. సోమవారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డితో కలిసి విద్యుత్ సబ్ స్టేషన్ కోసం రంగారెడ్డిగూడ గ్రామంలో స్థలం పరిశీలించారు. కార్యక్రమంలో పిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శివకుమార్, రంగారెడ్డిగూడ ఎంపిటిసి భర్త శ్రీనివాస్‌నాయక్, రాజాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

### మండల వ్యవసాయ అధికారి రాజేష్‌కన్నా

**చిన్నచింతకుంట, జులై 22 ప్రభాతవార్త:** పట్టాదారు పాస్‌పుస్తకం కలిగి ఉండి ఇప్పటివరకు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోలేని రైతులు మారోమారు రైతుబీమాకు దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. రైతు భీమాకు మండల రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజేష్‌కన్నా తెలిపారు. జూన్ 28లోపు పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు భీమాకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ రైతు బీమాకు రైతు పట్టాదారు పాస్ పుస్తకం లేదా తహసిల్దార్‌తో డిజిటల్ సంతకం కూడిన డిఎస్ పేపర్, రైతు ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు, దరఖాస్తు ఫారంను నింపి ఆయా గ్రామాల్లోని రైతు వేదికలలో ఉండే ఆయా ఏఈఓలకు అందజేయాలని ఆయన తెలిపారు. గతంలో రైతుభీమా చేసుకున్న రైతులు భీమాలో ఆధార్ లేదా నామిని చనిపోతే మార్పుల కొరకు ఈనెల 30వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. రైతుభీమా దరఖాస్తుకు ఆగసున 5 వరకు చివరి తేదీలోపు మండల రైతులు భీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## మట్టి ఇళ్లల్లో నివాసం వద్దు : ఎస్ఐ

**చిన్నచింతకుంట, జులై 22 ప్రభాతవార్త:** గత ఐదు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షాలకు పాత మట్టిఇల్లు, పెంకుటిల్లు, పూరిగుడిసెలు పడిపోయే ప్రమాదం ఉంది. ఆ ఇళ్లల్లో నివాసం ఉండవద్దని స్థానిక ఎస్సై ఆర్. శేఖర్ తెలిపారు. సోమవారం ఉమ్మడి మండల పరిధిలోని ముచ్చింతల, అప్పంపల్లి గ్రామాలలో కౌకుంట్ల తహసిల్దార్ ఎల్లయ్యతో కలిసి పాత మట్టి పెంకుటిల్లలో కూలిపోయి ప్రమాదాలు జరగవచ్చున్నారు. ముసురు వర్షాల కారణంగా ఆయా గ్రామాల్లోని పాత ఇల్లు కూలిపోయే వాటిని గుర్తించి ఆ కుటుంబసభ్యులకు నచ్చజెప్పి స్థానికకమ్యూనిటీ హాల్‌లోఉంచారు. ముచ్చింతలలో ఒక కుటుంబాన్ని, అప్పంపల్లిలో రెండు కుటుంబాలను స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఉంచారు వీరి వెంట ఆయా గ్రామస్తులు ఉన్నారు.



పూరి గుడిసెలో ఉండే వారికి నచ్చజెబుతున్న అధికారులు

## మీడియా ఇంఛార్జ్‌గా విజయ్‌కుమార్ శర్మ



**పాన్‌గల్ జులై 22 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఇంచార్జిగా పల్లా విజయ్ కుమార్ శర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ శర్మ తెలిపారు. సోమవారం జోగుళాంబ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాన్‌గల్ మండల పరిధిలోని కేతేపల్లి గ్రామానికి చెందిన పల్లా విజయ్ కుమార్ శర్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అర్చకుల సమస్యల పరిష్కారాన్ని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుని చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నాడు కార్యక్రమంలో పలువురు అర్చకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయించాలి

**-ఆల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు జహంగీర్ బాబా..**



**భూత్పూర్, జూలై22, ప్రభాతవార్త:** ఆర్టీసీ కార్పొరేషన్ కార్మికుల అభివృద్ధి కోసం పార్లమెంట్,అసెంబ్లీలలో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఆర్టీసీ కార్మికులను ఆదుకోవాలని జిల్లా ఆల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా అన్నారు.ఆర్టీసీ కార్యికులకు ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని,ప్రతి కార్మికుడికి ఎనిమది గంటల పని కల్పించాలని, 2021కి పీఆర్‌సీ ఇవ్వాలని,2017 పీఆర్‌సీ బకాయిలు నగదు రూపంలో చెల్లించాలని,స్వాతంత్ర్య దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కనీస డిమాండ్లను నెరవేర్చాలని జహంగీర్ బాబా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కారుకొండ పాఠశాలలో శిక్షాసప్తాహ




శిక్ష సప్తాహ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

**బిజినేపల్లి,జులై 22 ప్రభాతవార్త:** కారుకొండ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ రోజు శిక్ష సప్తాహ కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు టిఎల్ఎం, మాస్కులు తయారు చేయడం, ప్రదర్శించడం జరిగింది. శిక్షా సప్తాహ కార్యక్రమం అనగా కేంద్ర ప్రభుత్వం 2020లో నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి నాలుగు సంవత్సరాలు ఆయన సందర్భంగా ఏడు రోజులపాటు ప్రభుత్వ పాఠశాలలో జరుపుకునే కార్యక్రమాలు ఈ శిక్ష సప్తాహ కార్యక్రమాలు, పాఠశాలలోని ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి విద్యార్థులు వివిధ పాఠ్యాంశాలకు సంబంధించిన తెలుగు, గణితం, ఇంగ్లీష్ పరిసర విజ్ఞానానికి సంబంధించిన టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్‌ను తయారు చేసి ప్రదర్శించడం జరిగింది.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరామకృష్ణ, ఉపాధ్యాయులు ఇంద్రాణి, చైతన్య, భాగ్యలక్ష్మి, లావణ్య, మేఘన విద్యార్థులు పాల్గొన్నారు.

## మంగి సవారయ్య మృతి తీరని లోటు



సవారయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**బిజినేపల్లి,జులై 22 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి మంగి విజయ్ తండ్రి మంగి సవారయ్య మృతి తీరని లోటని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మంగి సవారయ్య మృతదేహంపై పుష్ప గుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదర్చారు. సవారయ్య మృతిపట్ల పిఎసిఎస్ చైర్మన్‌బాలరాజుగౌడ్, మాజీ ఎంపిపి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ కిరణ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## పోరాట యోధుడు దాశరథి జయంతి



**బిజినేపల్లి,జులై 22 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధారగా మలిచి నిజాం పాలన మీదికి ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి అని ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణారెడ్డి అన్నారు. గంగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాశరథి జయంతి సోమవారం నిర్వహించారు. పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకుని తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించిన పోరాట యోధుడు దాశరథి అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని పదునుపెట్టిన దాశరథి పదునైన మాటలు పాటలతో ప్రజలను చైతన్యం చేసిన జనం కవి అని చెప్పారు. దాశరథి నిజాం ప్రభుత్వం చేత జైలుశిక్ష అనుభవించాడు. రాష్ట్ర కేంద్ర సాహిత్య అకాడమి బహుమతులు పొందాడు. అగ్నిధార రుద్రవీణ మార్పు నా తీర్పు నేత్రపర్వం గాలి గీతాలతో కవితా సంపుటాలు ముఖ్యమైనవి సినీగేయ రచయితగా ఎన్నో పాటలను రాసి సమాజాన్ని ప్రభావితం చేసినట్లు వంటి ప్రజల కవిదాశరథి అనిగుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణారెడ్డి, రాజారాంప్రకాష్, ఉపాధ్యాయులు శ్రీధర్, రాజప్ప,మహ్మద్, యాకుబ్ అలీ, కురుమయ్య, అశోక్‌కుమార్, కొమ్ములయ్య, శ్రీకాంత్‌రెడ్డి, ఊర్మిళ, ఇందుమతి, ప్రకాష్‌రావు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ సంతోష్

**మొదటి పేజీ తరువాయి భాగం..**



భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను జిల్లా అదనపు కలెక్టర్లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ,ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని పూర్తి నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరం కోసం వచ్చేసిన ప్రజల నుంచి మొత్తం 46 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ముసిని వెంకటేశ్వర్లు, నర్సింగరావు, జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రావులపల్లికి జలకళ

- పొంగిపొర్లి జాలువారుతున్న చెక్‌డ్యాంలు
- చెక్‌డ్యాంను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల, గ్రామస్తులు, రైతులు

**భూత్పూర్, జూలై22,ప్రభాతవార్త:** ప్రస్తుతం భూత్పూర్ మండలంలో గడిచిన వారం రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల కారణంగా ఎక్కడ చూసినా కుంటలు నిండి,చెక్‌డ్యాంలు జాలువారుతూ, పొంగిపొర్లి,అలుగు పారుతూ గ్రామాల్లోని కుంటలు,చెక్‌డ్యాంలు నిండుకుండల్లా కన్పిస్తూ జలకళతో మనోహరంగా దర్శనమిస్తున్నాయి.గ్రామస్తులు, రైతుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోమవారం రావులపల్లిని సందర్శించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాం



రావులపల్లిలో అలుగు పారుతున్న చెక్‌డ్యాం



రావులపల్లి రైతులు, గ్రామస్తులతో మాజీ ఎమ్మెల్యే ఆల

లో మిషన్ కాకతీయ పేరట చెర్వులు,కుంటల నిర్మాణాలతో పాటు చెక్‌డ్యాంలు విరివిరిగా నిర్మించినట్లు చెప్పారు.మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం జల వనరులకు పెద్దపీట వేశారని,ప్రతి నియోజకవర్గంలో వందల సంఖ్యలో చెక్‌డ్యాంలు నిర్మించి జలవనరులను అధికం చేశారన్నారు. తన హయాంలో రు.3.6కోట్ల వ్యయంతో చెక్‌డ్యాంను నిర్మించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు,మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు నాయకులు తూము శ్రీనివాస్‌రెడ్డి,సత్తూర్ అశోక్ గౌడ్, మాజీ సర్పంచి శ్రీనివాసులు,ఆగిరి సత్యం,మేకల సత్యనారాయణ,మూస సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జి. విశ్వనాథ శాస్త్రికి వైదిక వేద భాస్కర పురస్కార అవార్డు

**బిజినపల్లి, జులై22 ప్రభాతవార్త:** నంది వడ్డెమాన్ గ్రామంలో శ్రీసార్థ సప్త శనేశ్వర దేవాలయ ప్రధాన అర్చకులు డా.గవ్వమఠం విశ్వనాథ శాస్త్రికి గురుపౌర్ణమి సందర్భంగా వైదిక వేద భాస్కర పురస్కార అవార్డు అందించారు. బెంగుళూరులో శ్రీ బసవేశ్వర విజ్ఞానవంతంలో శ్రీశైల మల్లికార్జున ధారణ ఫౌండేషన్ అచల భారత వీరశైవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వైదిక అవార్డు పంపిణీ ఉత్సవంలో ఈ అవార్డుతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఏకైకంగా ఎంపికైన డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రికి శ్రీమద్గిరిరాజాపూర్య సింహాసనాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ 1008 జగద్గురువులు డా. చెన్నసిద్ధ రామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి వారి చేతుల మీదుగా వైదిక వేద భాస్కర అవార్డును డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి దంపతులకు అందజేశారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మూడు రాష్ట్రాల నుండి ప్రతి సంవత్సర ఒకరికి వేద జ్ఞానంలో విశేష సేవలు అందించిన వారికి అవార్డు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. వారు మాట్లాడుతూ విశ్వనాథ శాస్త్రి తెలంగాణ రాష్ట్రంలో గత 30 సంవత్సరాలుగా వీరశైవ లింగాయత్ ఆచారలో రుత్వికులు వేద సంస్కారాన్ని వేలాదిగా రుత్వికులను వేదజ్ఞానం అందించి పురోహిత సేవలో వారిని ఉంచడంలో శ్రేష్టత ఉన్నదని అన్నారు. పరమ శివునికి నిర్వహించే అన్ని పూజలలో అతిరుద్రాభిషేకం, శతచండి యాగం శత



విశ్వనాథం దంపతులకు అవార్డు అందజేస్తున్న జగద్గురు పీఠాధిపతి

రుద్రహోమము అతి రుద్రయాగము 11 రోజులు యాగాలలో, శ్రీ దత్త అతిరుద్రయోగ అనగాదత్తయాగ ప్రతిష్టయాదగిరి జిల్లా అభ్యుతు ముకుర్ శ్రీ గురువిశ్వారాధ్య బగలామచప్రతిష్ట అన్ని రకాల హోమ యాగ పూజలలో తన ప్రత్యేకను చాటుకున్నారని అన్నారు. కార్యక్రమంలో శ్రీశైల పీఠాధిపతి జగద్గురు పీఠాధిపతి పండిత శివాచార్యులు, విభూతిపురం మఠం శివాచార్య మహాస్వామి, వీరశైవ విద్యావర్తక సమస్తమల్లికార్జున జీర్ణోద్ధారణ ఫౌండేషన్ వారి అభినవ శివాచార్యులు, గురు గంగాధర శివాచార్యులు, కశప్ప, సంతోషికుమారి, జయంత్, శివశంకర్ వేలాదిగా వీరశైవ అర్చక స్వాములు పాల్గొన్నారు.

## నవోదయలో ఘనంగా ఎన్ఈపి వార్షికోత్సవాలు

**బిజినపల్లి,జులై 22 ప్రభాతవార్త:** వట్టెం జవహర్ నవోదయ విద్యాలయాలు జాతీయ విద్యా విధానం 2020నాలుగో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శిక్షా వారోత్సవము సోమవారం ఘనంగా ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ వారోత్సవాలలో భాగంగా మొదటిరోజు ప్రిన్సిపాల్ పి.భాస్కర్‌కుమార్ అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విద్యాలయ సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో సరస్వతి మాతకు మూలాలంకరణ చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం మొదలైంది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు,ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతూ జాతీయ విద్యా విధానము 2020లో ఉన్నటువంటి ముఖ్య అంశాల ను చాటి చెబుతూ,దేశంలో భావితరానికి సరిపోయేటటువంటి నూతన విద్య విధానాలను విజయవంతంగా అమలు పరిచి నాలుగు సంవత్స రాలు పూర్తయిందని అన్నారు.నూతన విద్యా విధానంతో మనదేశం విద్యా రంగంలో ప్రపంచ దేశాలకే మార్గదర్శిగా మారిందని విద్యార్థులకు మరింత జ్ఞానాన్ని, అభ్యసనాన్ని, వృత్తి నైపుణ్యాన్ని అందించడంలో నూతన విద్యా విధానం తోడ్పడుతుందని వక్తలు పేర్కొన్నారు.ఈ



సందర్భంగా పలుకార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చెప్పారు. మొదటిరోజైన సోమవారం నాడు విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి వివిధ సబ్జెక్టులలో వివిధ పాఠ్యాంశాల ఆధారంగాపలు విద్యా బోధన అభ్యసన ప్రక్రియలను, మెటీరియల్‌ను తీసిన తయారు చేసి ప్రదర్శించారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టాలి**
**శిథిలావస్థలో ఉన్న ఇంట్లో వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలి : కలెక్టర్ విజయేంద్రిబోయి**
**ఎస్పీ జానకి జిల్లా అధికారులతో సమీక్ష**



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రిబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 22 ప్రభాతవార్త:** వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్పీ జానకితో కలిసి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వర్షాల కారణంగా తీసుకోవాల్సిన చర్యలపై ఆమె సమీక్షించారు. జిల్లా జనరల్ ఆసుపత్రిలో, పిహెచ్‌సిలలో జ్వరాల కేసులపై సమీక్షించారు. ప్రతిరోజు జనరల్ ఆసుపత్రిలో క్షేత్రస్థాయిలో రోజు వచ్చే జ్వరాలకు సంబంధించి పాజిటివ్ కేసులను డాక్టర్లు అప్రమత్తంగా ఉంటూ చికిత్స అందించాలని ఆదేశించారు. కీటక జనిత వ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జ్వరం వచ్చిన ఇంటి చుట్టుపక్కల 50 నుండి 100 ఇండ్ల వరకు దోమల నివారణకు ఇండోర్ ఫైరథ్రంస్ప్రే,ఆంటీలార్వా ఆపరేషన్ చేపట్టాలని అన్నారు. మున్సిపల్, పంచాయతీరాజ్‌శాఖ అధికారులు గ్రామం, పట్టణాల్లో డ్రైయిన్‌లలో మురుగునీరు ప్రవహించేలా క్లీనింగ్ చేయాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అన్నారు. త్రాగునీటి పైప్‌లైన్‌లు లీకేజీ ఉంటే గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు అరికట్టాలని అన్నారు. ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ కూలిపోయే శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండేవారిని తరలించాలని, వర్షం, వరద కారణంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా రహదారులు, భవనాలుశాఖ, పోలీస్‌శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. కె. కృష్ణ, కీటక జనిత వ్యాధుల నివారణ ప్రోగ్రాం అధికారి డా.భాస్కర్ నాయక్, మున్సిపల్ కమిషనర్‌లు పాల్గొన్నారు.

## బీచుపల్లి వద్ద పరవళ్లు తొక్కుతున్న కృష్ణనది

**పుష్కర ఘాట్‌ల వద్దకు చేరిన వరద నీరు**
**నదిలోని ఎవరిని అనుమతించని పోలీసులు**
**అందుబాటులో గత ఈతగాళ్లు**
**నదితీర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు**



బీచుపల్లి వద్ద పరవళ్లు తొక్కుతూ శ్రీశైలం ప్రాజెక్టుకు పరుగులు పెడుతున్న వరద నీరు

**ఇటిక్యాల జులై 22 ప్రభాతవార్త:** ఎగువన ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు నుండి జూరాల ప్రాజెక్టుకు నుండి 32 గేట్లు ఎత్తి దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు ఒక లక్ష 57 , వేల 718 క్యూసెక్కుల వరద నీటిని వదలడంతో మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రం వద్ద వరద పరవళ్లు తొక్కుతూ బీర బీర కృష్ణమ్మ శ్రీశైలం ప్రాజెక్టు వైపు పరుగులు తీస్తుంది. బీర బీర కృష్ణమ్మ శ్రీశైలం ప్రాజెక్టువైపు పరుగులు తీస్తుంది. నది సమీపంలో శివాలయం ముందు ఉన్న రెండు పుష్కర ఘాట్లు మాత్రమే ఖాళీగా కనిపిస్తుండగా నది పొడవునా నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుండడంతో నదిలోకి భక్తులను ఎవరిని స్నానాలు చేసేందుకు ఇటిక్యాల ఎస్ఐ వెంకటేశ్ ఆదేశాల మేరకు పోలిసు సిబ్బంది నది దగ్గర విధులు నిర్వహిస్తూ భక్తులను లోపలికి ఎవరిని వదలడం లేదు. అలాగే గత ఈతగాళ్లు కూడా అందుబాటులో ఉండగా నది తీరా గ్రామాల ప్రజలను రెవెన్యూ అధికారులను పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే బీచుపల్లి పుణ్యక్షేత్రానికి భక్తులు అటు పర్యాటకులు వస్తుండగా నది ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల నదిలోకి ఎవరిని వెళ్లకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.వర్షాలు ఇంకా కురిసే అవకాశం ఉండటంతో ఎగువ ప్రాంతంలో వర్షాలు విస్తారంగా కురిస్తే పైన ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు నుండి జూరాల ప్రాజెక్టుకు కెపాసిటీ మించిన సమయంలో కింద ఉన్న శ్రీశైలం ప్రాజెక్టులోకి గేట్లు ఎత్తి వరద నీటిని విడుదల చేయాల్సి వస్తుండగా వర్షాలునది ప్రవాహంతగ్గే వరకుగ్రామాల ప్రజలు పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అధికారులుపోలీసు అధికారులు నదితీర గ్రామాల ప్రజలకు సూచించారు.

## కరెంటు షాక్ తగిలి రైతు మృతి

**కెటిదొడ్డి,జులై 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన వడ్డె నర్సింహులు (21) గ్రామ శివారులో సోమవారం ఉదయం 8.30 గం.ల సమయంలో ట్రాక్టర్‌తో తన వ్యవసాయ పొలాన్ని దున్నిస్తూ కాలువ దగ్గర మోటార్ ఆన్ చేయడానికి వెళ్తుండగా వడ్డె నర్సింహులు 11 కెవి కరెంటు స్తంభం దగ్గర నుండి వెళ్తూ స్థంభాన్ని తగలడంతో ఎడతెరిపి లేని వర్షాల కారణంగా కరెంటు స్థంభంపై ఉన్న కరెంటు వైర్ స్థంభానికి తగలడంతో నర్సింహులు అక్కడికక్కడే మృతి చెందాడు. గోవిందు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

## గుడి హుండీ చోరీ కేసును ఛేదించిన అయిజ పోలీసులు

**అయిజ జులై 22 ప్రభాతవార్త:** జల్సాలకు అలవాటు పడిగుడిలో హుండీలను దొంగతనం చేయాలని నిర్ణయించుకొని రెక్కి నిర్వహించి రాత్రి సమయాలలో గుళ్లో దొంగతనానికి పాల్పడి హుండీలో నగదు దోచుకెళ్లిన ఇద్దరు నిందితులను అయిజ పోలీసులుఛేదించి అరెస్టు చేశారు.నుండి 3275 నగదు. టిఎస్33 ఎఫ్ఓ0288 ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలు తేది 20.07.2024 నాడు రాత్రి 11 గంటలకు 1. బుడగ జంగాల మారెప్ప ఎస్/ఓ జమ్మన్న వయస్సు: 22సం"లు వృతి -పినైల్ బిజినెస్ అయిజ అను వ్యక్తి అతని స్నేహితుడైన బుడగ జంగాల ఊరుకుంద తండ్రి జమ్మన్న వయసు 24 అయిజ ఇద్దరు కలిసి జల్సా లకు అలవాటు పడి ఎలాగైనా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో చిన్న తాంద్ర పాడు శివారులో ఉన్న సత్యమాంబ గుడి దగ్గరికి వెళ్లి తమ వద్ద తెచ్చుకున్న రాడ్డుతో తాళం పగలగొట్టి హుండీ ఎత్తుకుని వెళ్లినారు. ఆ విధంగా దొంగిలించిన హుండీ డబ్బులను పంచుకుందామని రాయచూరు రోడ్డు వైపు వెళుతున్న క్రమం లో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న ఐజ పోలీసులు చూసి పారిపోయే క్రమంలో వారిని పట్టుకుని విచారించగా తాము దొంగతనం చేసిన విషయాన్ని వెల్లడించడం జరిగింది. ఇది తన మొదటి దొంగతనం కాదని గట్టు పోలీస్ స్టేషన్ పరిధిలోని చాగదోన గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో కూడా గత నెల 28వ తేదిన హుండీలోని డబ్బులను దొంగలించి వచ్చిన డబ్బును పంచుకున్నారు.

నేరము చేసిన విధానము...ఎ1 బుడగ జంగాల మారెప్ప అతని స్నేహితుడైన ఎ2 బుడగ జంగాల ఊరుకుందా ఇద్దరు కలిసి జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో గుడులను టార్గెట్ చేస్తూ అక్కడ నుండే హుండీలను దొంగలించడానికి ప్లాన్ చేస్తూ గత నెల 28వ తారీఖున గట్టు మండ లం చాగదోన గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ గుడి వద్ద గల డబ్బులు కూడా అదే విధంగా దొంగతనం చేయడం జరిగింది. ఇట్టి విషయంలో గట్టుపీఎస్‌లో క్రైమ్ నెంబర్ 107/24 యు/ఎస్ 457, 380 ఐపిసి కింద కేసు నమోదు అయింది. మరల దొంగతనం చేద్దామని ఉద్దేశంతో చిన్న తాంద్రపాడు వద్ద గల సత్యమాంబ గుడి వద్దకు వెళ్లి తమతో తెచ్చుకున్న రాడ్‌తో తాళం పగలగొట్టి అక్కడ నుండి తో సహా ఎత్తుకుని పోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని పూజారి అయినా తంబలి కరుణాసాగర్ తేది 21.07.2024 నాడు ఉదయం 10 గంటలకు పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు ఇవ్వనైనది. ఇట్టి నేరస్తులను రిమాండుకు తరలించడం జరిగింది. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభచూపినపైఅధికారులను సిబ్బందినిజిల్లాఎస్పిప్రత్యేకంగా అభినందించారు.

## ఉన్నత చదువులతోనే ఉజ్వల భవిష్యత్తు

**మొదటి పేజీ తరువాయి భాగం..** చదివి అనుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయినిలు కూడా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం రైతు వేదిక భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి మం జూరైనా 57 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రజలకుపారదర్శక పాలన అందించేందుకు అధికారుల ప్రజా ప్రతి నిధులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమపథకాల అమలుకు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా కృషి చేయాలన్నారు. అదేవిధంగా ధరణి సమస్యల పరిష్కారం కోసం వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు రిజిస్టర్లో నమోదు చేసి వారం రోజుల్లోపు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలోమాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు,మాజీ జెడ్పిటిసి రవికుమార్,సింగిల్ విండోమాజీ ఉపాధ్యక్షులు ముంత భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీ టీసీలు, కాంగ్రెస్‌నాయకులు రాము యాదవ్ ,బ్రహ్మయ్య,తహశీల్దార్ సుభాష్ నాయుడు,ఎంపీడీఓ కోటేశ్వర్,డిఈఓ గోవింద రాజులు,ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, కస్తూర్బవిద్యాలయం ప్రత్యేకఅధికారి హెమలత కాంగ్రెస్ నాయకులు, అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ ప్రతీక సర్వాయి పాపన్న

**మొదటి పేజీ తరువాయి భాగం..**



దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాడడం గొప్ప విషయమన్నారు. ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న మాట్లాడుతూ రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగీర్దార్ల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తిపట్టిన వీరుడు పాపన్న అన్నారు. దళిత, బహుజ నులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామా న్యుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చెప్పారు. అంతకు ముందు అంబేద్కర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భారీ ఎత్తున గౌడసంఘం నాయకులు ర్యాలీ నిర్వహించి అనంతరం విగ్రహా విష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగరాజుగౌడ్,జిల్లా అధ్యక్షులు మల్లయ్యగౌడ్,మహబూబ్‌గర్ మున్సిపల్ ఛైర్మన్‌ఆనంద్‌గౌడ్, రాష్ట్ర నాయకులుబాలరాజ్‌గౌడ్, ఐలివెంకన్న గౌడ్, జాజాల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిపి పుష్పాల శ్రీనివాస్‌గౌడ్, పిఏసిఎస్ ఛైర్మన్ నాయినోళ్లబాలరాజుగౌడ్, సంఘంనాయకులు రామచంద్రయ్యగౌడ్, దామోదర్‌గౌడ్,శంకర్‌గౌడ్, సుదర్శన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతయ్యగౌడ్, బలరాంగౌడ్,మల్లేష్‌గౌడ్, కిరణ్‌కుమార్‌గౌడ్,భగవంతుగౌడ్, చంద్రగౌడ్, అనిల్ గౌడ్, రమణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోటెత్తిన వరద..!

**మొదటి పేజీ తరువాయి భాగం..**

తొక్కుతున్నది. దీంతో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చి చేరుతున్నది.ఎగువన ఉన్నఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాజెక్టుకు భారీగా వరద చేరడంతో ఆల్మట్టి ప్రాజెక్టు గేట్ల ద్వారా దిగువకు నీటిని వదిలారు. నారాయణపూర్ ప్రాజెక్టుకు లక్షా 25వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో ప్రాజెక్టు నుంచి 25గేట్లు ఎత్తి లక్షా 45వేల 250క్యూసెక్కులు దిగువకు వదిలారు. నారాయణపూర్ పూర్తి సామర్థ్యం 33.313టీఎంసీలు, కాగా ప్రస్తుతం 27.767 టీఎంసీలుగా ఉన్నది.

**శ్రీశైలం కృష్ణమ్మ పరవళ్లు :** జూరాల నుంచి 37గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేయడంతో శ్రీశైలం డ్యాంకు భారీగా ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయానికి లక్షా70వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 885అడుగులు, 215.807 టీఎంసీలకుగానూ ప్రస్తుతం 833.60 అడుగులు, 53.3713 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది.

## మహిళా డిగ్రీ కళాశాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

**మొదటి పేజీ తరువాయి భాగం..** విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత డిగ్రీ చదువుకోవాలనుకున్న కాలేజ్ దూరంగా ఉన్న కారణంతో ఇబ్బందులను ఎదుర్కొనే వారని, గ్రామీణ ప్రాంతాల యువతుల కొరకు అందుబాటులో ఉండే విధంగా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇప్పటి వరకు 134 అడ్మిషన్స్ చేయడం జరిగిందన్నారు. కళాశాలలో 9 రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, గద్వాల ప్రాంతం విద్యా రంగంలో వెనుకబడి ఉండేదని, విద్యారంగా అభివృద్ధి కొరకు వివిధ పాఠశాల లు, గురుకుల పాఠశాలలు, ప్రతి మండలంలో ఇంటర్ కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా నర్సింగ్ కాలేజి, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, వివిధ కోర్సులకు సంబంధించిన కళాశాలను కూడా గద్వాల ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. విద్యార్థులందరు అవకాశాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాల న్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వెంకట్రావు,కళాశాల ప్రిన్సిపల్ దేవ నందన్, పరుమాల ప్రిన్సిపాల్ అనిల కుమారి, కేటిదొడ్డి ప్రిన్సిపల్ శ్రీను, శాంతినగర్ ప్రిన్సిపల్ ధర్మారెడ్డి లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**దేవరకద్ర,జులై 22 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం జీనుగురాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించడంతో పాటు కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు మాజీ సర్పంచ్ కె. శ్యాంసుందర్‌రెడ్డి, గ్రామస్తులు ఆహ్వానం పలికారు. బదిలీపై వెళ్లిన కవిత, అనసూయ, తిరుపతయ్య, సత్యమ్మకు వీడ్కోలు పలుకుతూ వారి సేలను గుర్తించి సన్మానించారు. అదేవిధంగా బదిలీపై పాఠశాలకు వచ్చిన వెంకటేశ్వరచారి, వెంకటేశ్వరమ్మ, శ్రీకాంత్, విద్యార్థరెడ్డిలను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌తోపాటు సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.